Our VOICES MULTILINGUAL

శీతాకాలం 2022 www.houstonisd.org/multilingual సంచిక II సంపుటి 2

జ్ఞాన బిందువు

Patricia Sanchez, ఇడి. D.
మల్టీ లింగ్వల్ కాంప్లయన్స్ సీనియర్ మేనేజర్

ఇంగ్లీష్ భాషలో ఇంకా నైపుణ్యం లేని విద్యార్థుల తల్లిదండ్రులు, ఇంటి వద్ద వారి బిడ్డకు ఇంగ్లీష్ భాషలో మద్దతు ఇవ్వలేకపోవడం గురించి ఆందోళన చెందుతారు. ఇంగ్లీష్‌లో నైపుణ్యం లేని మరియు ఇంటి వద్ద కేవలం తమ మాతృభాషను మాత్రమే ఉపయోగించే తల్లిదండ్రులు, తమ బిడ్డకు ఇంగ్లీష్ నేర్చుకునే సామర్థ్యానికి ఆటంకం కలిగిస్తారు, తత్పలితంగా, విద్యాపరంగా విజయం సాధించే వారి సామర్థ్యాన్ని రాజీపడతారు.

మీరు నమ్మినా నమ్మకపోయినా, మాతృభాష మీ బిడ్డ యొక్క అత్యంత విలువైన వనరు. ఇంటి భాషగా ఇంగ్లీష్ నేర్చుకునేవారు విద్యాపరంగా విజయం సాధిస్తారనే దానికి పెరుగుతున్న సాక్ష్యం ఉంది (జెనెస్సీ మరియు లిండ్హోమ్-లియరీ, పత్రికలలో). పరిశోధన ప్రకారంగా, ఇంటి భఆషలో వినడం, మాట్లాడటం, చదవడం, మరియు రాయడం నైపుణ్యాలను మీ బిడ్డలో అభివృద్ధి చెందడానికి మద్దతు ఇవ్వడం ద్వారా, బలమైన గ్రహణ, వ్యక్తీకరించే భాషా నైపుణ్యాలను పెంపొందించడానికి వారికి అవకాశం కల్పించడం ద్వారా ఇంగ్లీష్ భాషలో ఈ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి మీరు వారికి సహాయపడుతున్నారు. మాతృభాషలో బలమైన భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం వల్ల రెండవ భాషలో మౌఖిక మరియు అక్షరాస్యత నైపుణ్యాల అభివృద్ధికి తోడ్పడుతుందనే దానికి ఆధారాలు ఉన్నాయి. అన్నింటిని మించి, మాతృభాషలో పెద్ద సంఖ్యలో పదసంపదనను కలిగి ఉండటం వల్ల మీ బిడ్డ రెండో భాషలో వారి పదజాలాన్ని నేర్చుకోవడానికి మరియు విస్తరించడానికి మద్దతు ఇస్తుంది.

మాతృభాష, ఇంగ్లీష్ రెండింటిలోనూ బలమైన భాషా నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం లభించినప్పుడు ఒకటి కంటే ఎక్కువ భాషల్లో కమ్యూనికేట్ చేసే సామర్థ్యం వల్ల పిల్లలు ఎంతో ప్రయోజనం పొందుతారు. భాషా అభ్యసనకు ఎడిటివ్ విధానాన్ని అవలంభించడం ద్విభాషావాదం మరియు బైలిటరసీకి మద్దతు ఇస్తుంది. రెండు లేదా అంతకంటే ఎక్కువ భాషలను తెలుసుకోవడం వల్ల సానుకూలమైన అభిజ్ఞా, కమ్యూనికేటివ్, సాంస్కృతిక, ప్రభావశీల మరియు ఆర్థిక దీర్ఘకాలిక ప్రయోజనాలు పొందవచ్చు. ఈ దిశగా, మీ బిడ్డకు బలమైన మాతృభాష మరియు ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు అవకాశాలను కల్పించడం ద్వారా మీ బిడ్డ విద్యా పురోగతికి మద్దతు ఇవ్వాలని నేను బలంగా కోరుతున్నాను.

టెక్సాస్ ఎడ్యుకేషన్ ఏజెన్సీ (TEA) ఇంగ్లీష్ లెర్నర్ సపోర్ట్ డివిజన్, ఇంటి వద్ద ఇంగ్లీష్ అభ్యాసకులతో ఉన్న కుటుంబాలకు మద్దతు ఇచ్చేందుకు వివిధ రకాలైన ఉపయోగకరమైన వెబ్‌సైట్‌లను సంగ్రహం చేసింది. ఈ వెబ్‌సైట్‌లు వినడం (L), రాయడం (R), మాట్లాడటం (S), మరియు రాయడం(W)లో ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలను బలోపేతం చేసుకోవడానికి సాయపడతాయి.
https://www.txel.org/helpfulwebsite/

డ్యూయల్ లాంగ్వేజ్ ES స్పాట్ లైట్

రే కె. డైలీ ఎలిమెంటరీ

ప్రిన్సిపల్ టైట్, ఆమె కెమెరా కళ్ళ ద్వారా మేం డైలీ ఎలిమెంటరీ అని పిలిచే అభివృద్ధి చెందుతున్న క్యాంపస్‌లోకి ఒక అవలోకనాన్ని సంగ్రహిస్తాం. సంతోషంగా పిల్లలు ఒకరినొకరు మాట్లాడుకునే చిత్రాలను ఆమె మాతో పంచుకున్నారు, ద్విభాష వాతావరణం విద్యార్థుల్లో మూడు లక్ష్యాలను పెంపొందిస్తుంది: ద్విభాషావాదం / బైలిటరసీ, రెండు భాషలలో ఉన్నత విద్యా సాధన మరియు సామాజిక సాంస్కృతిక సామర్థ్యం. డైలీ లీడర్‌గా, సిండి డబ్ల్యు. టైట్ మాట్లాడుతూ, " ఎంతో చక్కటి సమన్వయం కలిగిన ద్విభాషా టీమ్ మా విద్యార్థులకు ఉత్తమంగా ఎలా సహాయపడగలము అనే దాని చుట్టూ కొనసాగుతున్న సంభాషణలను పెంపొందిస్తుంది." అని వివరించారు. వర్టికల్ టీమ్‌లో భాగం కావడానికి అదనంగా, ప్రతి డిఎల్ టీచర్ వారి గ్రేడ్ లెవల్ లో వారి కంటెంట్ ఏరియా సహోద్యోగులతో కూడా ప్లాన్ చేస్తారు. వారు తమ ప్రొఫెషనల్ లెర్నింగ్ కమ్యూనిటీల సమయంలో బోధనా వ్యూహాలు, విద్యార్థి విజయాలు, కార్యకలాపాలు మరియు వనరులను పంచుకుంటారు. ఈ ప్రోగ్రామ్‌లో పాల్గొన్న విద్యార్థుల గురించి టీచర్‌లు నిరంతరం సంభాషిస్తారు; వారి మాజీ విద్యార్థులు ప్రస్తుతం 3వ మరియు 4వ గ్రేడ్‌ల్లో రాణిస్తున్నారనే విషయం మా కిండర్‌గార్టెన్, 1వ గ్రేడ్ మరియు డిఎల్ టీచర్‌లకు ఎంతో ఉత్తేజంగా ఉంటుంది. మేం అందరూ కూడా ఒక సానుకూల సంస్కృతిని పెంపొందిస్తున్నాం." అని తెలిపారు.

డైలీ విద్యార్థుల్లో అధికశాతం మంది అనేక సంవత్సరాలుగా DL ప్రోగ్రామ్‌లో నమోదు చేసుకున్నారు, ఇది 5వ గ్రేడ్ చివరికి నిజమైన ద్విభాషావాదం అభివృద్ధి చేయడంలో వారి విజయవంతం కావడానికి దోహదపడింది. ప్రతి తరగతి కలిసి తరువాత గ్రేడ్ స్థాయికి పరివర్తన చెందుతుంది కనుక, విద్యార్థులు మరియు వారి కుటుంబాల సమూహాలు ఒకరినొకరు బలమైన సంబంధాలను ఏర్పరుచుకుంటారు. తమ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చేసుకోవడం మరియు కొత్తగా విద్యార్థులకు వారి క్యాంపస్‌లో మద్దతు కల్పించడం ద్వారా వారు ఎలా ఆత్మవిశ్వాసాన్ని పొందుతారనే విషయాన్ని ప్రిన్సిపాల్ టైట్ గుర్తు చేసుకున్నారు.

Ms. Tiet డైలీ ఎలిమెంటరీ గురించి మరింత ఇలా పంచుకున్నారు.. "ఇది చాలా వైవిధ్యమైన పాఠశాల, మా విద్యార్థులు ప్రాతినిధ్యం వహించే అన్నిరకాలైన భిన్న సంస్కృతులను హైలైట్ చేయడానికి మేం ఇష్టపడతాం. ఈ సంవత్సరం, హిస్పానిక్ హెరిటేజ్ నెల కోసం, మా వేడుకలు స్కూలు వ్యాప్తంగా హిస్పానిక్ హెరిటేజ్ పరేడ్‌తో ముగిసింది, ఇక్కడ అన్ని తరగతులు, DL మరియు నాన్-DL రెండూ వేర్వేరు హిస్పానిక్ దేశాల అభ్యసనకు ప్రాతినిధ్యం వహించాయి, ఇతరులు మన సమాజానికి గణనీయమైన సహకారం అందించిన ముఖ్యమైన హిస్పానిక్ వ్యక్తుల అభ్యసనను ప్రదర్శించారు."

ఆమె సిబ్బంది వారి విద్యార్థులు డ్యూయల్ ప్రోగ్రామ్ వంటి నిర్మాణాత్మక మరియు సవాళ్లతో కూడిన కార్యక్రమంలో విజయం సాధించడానికి అవసరమైన సహకారాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించడాన్ని ప్రిన్సిపాల్ టైట్ గుర్తించారు; స్థిరమైన కమ్యూనికేషన్ ద్వారా మొదటి నుండి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య అభివృద్ధి చెందిన బలమైన సంబంధాలను కూడా ఆమె ప్రశంసించారు.

బహుభాషా కార్యక్రమాలు

విజయానికి రోడ్ మ్యాప్ స్కూళ్లు, తల్లిదండ్రులు మరియు కమ్యూనిటీని అనుసంధానం చేయడం కొనసాగిస్తుంది.



బహుభాషా వార్షిక పేరెంట్ ఇన్ఫర్మేషన్ మీటింగ్ మరోసారి విజయవంతమైంది! మా తల్లిదండ్రులకు హ్యూస్టన్ ISD నాయకులు సూపరింటెండెంట్ మిల్లార్డ్ హౌస్ III, చీఫ్ అకడమిక్ ఆఫీసర్ డా.షాన్ బర్డ్. స్వాగతం పలికారు. షాన్ బర్డ్.

టెక్సాస్ ఎడ్యుకేషన్ ఏజెన్సీ, రీజియన్ 4, మరియు జిల్లా స్థాయి సిబ్బంది నుండి విద్యా నిపుణులు సమాచార వీడియోలను అందించారు. HISD ప్రాజెక్ట్ ఎక్స్‌ప్లోర్, కాలేజ్ & కెరీర్ సంసిద్ధత వంటి వివిధ డిస్ట్రిక్ట్ టీమ్‌లు కూడా HISD ద్విబాషా మరియు ESL సర్వీసెస్ కు సంబంధించిన తల్లిదండ్రుల పరిజ్ఞానాన్ని విస్తరించడంలో సహాయపడేందుకు, పిల్లల విద్యా ప్రయాణాన్ని మెరుగుపరచడంపై మార్గదర్శకత్వాన్ని అందించడంలో సాయపడేందుకు సెషన్‌లను అందించాయి.

ఇంగ్లీష్, స్పానిష్, మాండరిన్, ఉర్దూ, స్వాహిలి, మరియు ఫార్సీ భాషలలో మా డిస్ట్రిక్ట్‌లోని 130 మందికి పైగా తల్లిదండ్రుకు అనువాద సెషన్‌లు అందించబడ్డాయి.

డిస్ట్రిక్ట్ భాగస్వాములైన ఇమాజిన్ లెర్నింగ్, లెగసీ కమ్యూనిటీ హెల్త్, హెచ్ ఈబి, లేక్ షోర్ మరియు రియల్లీ గుడ్ స్టఫ్ మా తల్లిదండ్రులకు ఈవెంట్ అంతటా వివిధ రకాలైన బహుమతులను అందించారు. బహుభాషా విభాగం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్నా వైట్ వందన సమర్పణ చేశారు, తమ పిల్లల విద్యా భవిష్యత్తు పట్ల మా డిస్ట్రిక్ట్ తల్లిదండ్రుల నిబద్ధతను ప్రశంసించారు.

ఈవెంట్ రికార్డ్ చేయబడింది మరియు దిగువ లింక్‌పై క్లిక్ చేయడం ద్వారా ఇప్పుడు లభ్యమవుతుంది. ***https://youtu.be/WUKWkv0F5IE***.

టెక్సాస్ తల్లిదండ్రులను అప్‌డేట్‌గా ఉంచడం...

అదనంగా, టెక్సాస్ ఎడ్యుకేషన్ ఏజెన్సీ మేలో 2022 టైటిల్ 3 రాష్ట్రవ్యాప్త పేరెంట్ / ఫ్యామిలీ ఈవెంట్‌లను అందిస్తుంది. ఈ లింక్‌ని యాక్సెస్ చేసుకోవడం ద్వారా మరింత చదవండి ***https://www.smore.com/bgp23***.

మిమ్మల్ని దృష్టిలో పెట్టుకొని ఈవెంట్ అభివృద్ధి చేయబడింది, రాష్ట్రవ్యాప్తంగా ఉండే కుటుంబాలు తమ ఇన్‌పుట్‌ని పంచుకుంటున్నాయి. ఈ సహకార కార్యక్రమంలో పాల్గొనాలని మేం ఎంతగానో సిఫారసు చేస్తున్నాం.

దిగువ లింక్ తల్లిదండ్రులు మరియు కుటుంబాల న్యూస్‌లెటర్‌లు (***smore.com***).) విద్యార్థి వనరులు, కుటుంబ మద్దతు మరియు మీ బిడ్డకు ఏవిధంగా మద్దతు ఏవిధంగా పెంపొందించాలనే దానిపై అధిక సమాచారాన్ని అందిస్తుంది. మరిముఖ్యంగా - ***న్యూస్‌లెటర్ 108 భాషల్లోనికి అనువదించబడుతుంది***! న్యూస్‌లెటర్‌కు సబ్‌స్క్రైబ్ కావడం ద్వారా, మీరు అనౌన్స్‌మెంట్‌లు, రాబోయే అవకాశాలు, ఇంటి వద్ద కార్యకలాపాలు, స్వీయ సంరక్షణ చిట్కాలు మరియు ఆర్కైవ్ చేసిన న్యూస్ లెటర్‌లను పొందుతారు. సందేహించవద్దు, నేడే సబ్‌స్క్రైబ్ అవ్వండి!

తల్లిదండ్రులు మరియు కుటుంబాల న్యూస్‌లెటర్‌లు (***smore.com***).

టెక్సాస్ ఎడ్యుకేషన్ ఏజెన్సీ: బాల్యారంభ కుటుంబ వనరులు

AET - పిల్లల అభివృద్ధి కొరకు యాక్టీ ఎర్లీ టెక్సాస్ స్క్రీనింగ్

వారి పిల్లల అభివృద్ధిని అదేవయస్సు ఉండే ఇతర పిల్లలతో ఎలా పోలుస్తారని ఆశ్చర్యపోతారు. టెక్సాస్ రాష్ట్రం ఖచ్చితంగా AET స్క్రీనింగ్‌ను అందించే ఏకైక రాష్ట్రంగా నిలుస్తోంది. యాక్ట్ ఎర్లీ టెక్సాస్టెక్సాస్‌లోని పిల్లలందరి స్క్రీనింగ్ చేసేలా ధృవీకరిస్తుంది! ఈ చట్టం తల్లిదండ్రులు మరియు ఎర్లీ చైల్డ్ హుడ్ ప్రొఫెషనల్స్ (ECP) ఆలోచనాత్మక ప్రశ్నకు సమాధానం ఇవ్వడానికి రూపొందించిన సమాచారాన్ని అందిస్తుంది. ఒకే వయస్సు ఉన్న తోటి పిల్లల కన్నా అభివృద్ధి భిన్నంగా ఉండే ప్రాంతాలను స్క్రీనింగ్ గుర్తిస్తుంది. దీనికి హ్యూస్టన్‌లో చిల్డ్రన్స్ లెర్నింగ్ ఇనిస్టిట్యూట్ మరియు యుటి హెల్త్ ద్వారా మద్దతు ఇవ్వబడింది.

ముందస్తు జోక్యానికి దారితీసే గుర్తింపు, అభివృద్ధి ఆలస్యం లేదా రుగ్మతతో ఉన్న చిన్న పిల్లవాడి జీవితంలో గణనీయమైన వ్యత్యాసాన్ని కలిగిస్తుందని సేకరించిన డేటా సూచిస్తుంది.

మీ బిడ్డ అకడమిక్ భవిష్యత్తులో మీరు పెట్టే అత్యుత్తమ పెట్టుబడిగా మీ క్రియాశీలత ఉండవచ్చు, తదుపరి మార్గదర్శనానికి దిగువ లింక్‌ని సందర్శించండి.

రాష్ట్రంలో ఎర్లీ చైల్డ్ హుడ్ మార్గదర్శకాల గురించి మరింత తెలుసుకోవడానికి దిగువ ఇచ్చిన లింక్‌ని సందర్శించండి. తమ వార్షిక అభ్యసన ఆకాంక్షల ద్వారా నావిగేట్ చేయడానికి కుటుంబాలకు సాయపడేందుకు పేరెంట్ గైడ్‌లను రూపొందించారు. ప్రీకిండర్ గార్టెన్ 3 & 4, కిండర్ గార్టెన్, మరియు 1వ మరియు 2వ గ్రేడ్ కొరకు రిసోర్స్ డాక్యుమెంట్‌లను అభివృద్ధి చేశారు. దీనిని సందర్శించడం ద్వారా మరింత అన్వేషించండి:

కుటుంబ వనరులు | టెకోసాస్ ఎడ్యుకేషన్ ఏజెన్సీ.

HISD యొక్క 2022 స్ప్రింగ్ టెస్టింగ్ క్యాలెండర్

ఈ స్ప్రింగ్‌లో మీ బిడ్డ పాల్గొనే స్టేట్ అసెస్‌మెంట్‌ల గురించి దిగువ లింక్ మీకు తెలియజేస్తుంది.

మరింత తెలుసుకోవడం కొరకు ఇక్కడ క్లిక్ చేయండి: ***https://tea.texas.gov/sites/default/files/2021-2022-%20testing-calendar-update-06-30-21.pdf***.

అసెస్‌మెంట్ క్యాలెండర్‌కు అదనంగా, మీ అవుట్‌లుక్ క్యాలెండర్‌కు సేవ్ చేసిన మాస్టర్ టెస్టింగ్ క్యాలెండర్ కాపీ కొరకు సబ్‌స్క్రైబ్ అయ్యే అవకాశాన్ని డిస్ట్రిక్ట్ మా తల్లిదండ్రులకు అందిస్తుంది.

ఆ విధంగా చేయడానికి ఇక్కడ క్లిక్ చేయండి: ***https://houstonisd.sharepoint.com/teams/sa/Lists/TstngCalndr/calendar.aspx***